నిబంధనలు అమలయ్యేనా?

- ధాన్యం విక్రయాల్లో రైతులకు తప్పని ఇక్కట్లు
- తేమ సమస్యతో తిరస్కరిస్తున్న కొందరు మిల్లర్లు
- ఇంకా పొలాల్లోనే వరి కుప్పలు


కుశాలపురంలో పొలాల్లోనే వరి కుప్పలు

ఎచ్చెర్ల క్యాంపస్: రైతు పండించిన ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తాం.. 48 గంటల్లో రైతు బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేస్తామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేగా ఉంది. తేమ సమస్య, ఇతర కారణాలు చెప్పి కొందరు మిల్లర్లు ధాన్యం తిరస్కరిస్తుండటం, సరైన మద్దతు ధర దక్కకపోవడం వంటి సమస్యలు రైతులను వెంటాడుతున్నాయి. అన్నదాతలను ఇబ్బందులకు గురి చేయవద్దని, నిబంధనల మేరకే క్రయవిక్రయాలు జరపాలని ప్రభుత్వం చెబుతున్నా కొందరు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇదీ పరిస్థితి..

ప్రస్తుతం ఎచ్చెర్ల మండలంలో ఎఫ్‌పీవో, పీఏసీఎస్, జీఈసీఎస్‌లు ద్వారా 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎచ్చెర్ల, భగీరథపురం, ధర్మవరం, ఫరీదుపేట, ఇబ్రహింబాద్, కొంగరాం, కొత్తపేట, తోటపాలెం, ముద్దాడ, పొన్నాడ, తమ్మినాయుడుపేట గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. మండలంలో 28 గ్రామ సచివాలయాల పరిధిలో 6100 ఎకరాల్లో ఈ ఏడాది వరి సాగు చేశారు. నారాయణపురం కుడికాలువ పరిధిలో సజావుగా సాగునీరు అందకపోవడం దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపింది. అయినప్పటికీ 12000 టన్నుల ధాన్యం సేకరణ ఉంటుందని అంచనా వేస్తున్నారు. క్వింటాకు ఏ–గ్రేడ్ రూ.2320, కామన్ గ్రేడ్ రూ.2300గా నిర్ణయించారు. దిగుబడి తక్కువగా ఉన్న సన్న బియ్యం ధాన్యానికి సైతం ప్రత్యేక ధర కేటాయించలేదు. మండలంలో ఎక్కువగా స్వర్ణ, శ్రీధృతి, సంపత స్వర్ణ సాగు చేస్తున్నారు. సన్న బియ్యానికి సంబంధించి సాంబ వరి రకం సాగు చేస్తున్నారు. సాంబ మినహాయిస్తే మిగతా రకాల విక్రయం రైతులకు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నమోదు తరువాత మిర్లర్లు వద్దకు తీసుకువెళ్లటం, గోనెసంచుల ఖర్చు, రవణా ఖర్చులు వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు తేమ శాతం 12 దాటితే మిల్లర్లు తిరస్కరిస్తున్నారు. దీంతో నేరుగా మిల్లర్లకు అమ్మటం, దళారులే కల్లాలకు వచ్చి కొనుగోలు చేయడం వంటివి జరుగుతున్నాయి. ప్రభుత్వం 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెబుతున్నా క్షేత్రస్థాయిలో జాప్యం జరగుతోంది. మరోవైపు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కొందరు రైతులకు అవగాహన సైతం ఉండటం లేదు.

తేమ శాతం సమస్య..



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ సమస్యగా చూపిస్తున్నారు. కొన్ని సార్లు ధాన్యం తిరస్కరిస్తున్నారు. అధికారులు స్పందించి ఈ అంశంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి.

– సనపల నారాయణరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, ఎచ్చెర్ల

నిబంధనలు అమలు చేయాలి



ప్రభుత్వ నిబంధనలను మిల్లర్లు అమలు చేయాలి. గోనె సంచులు, రవాణా వంటి ఖర్చులు ప్రభుత్వం సకాలంలో చెల్లించాలి. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయాలి.

– అల్లు సూర్యనారాయణ, రామజోగిపేట

సద్వినియోగం చేసుకోవాలి



మండలంలో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. ప్రభుత్వ నిబంధనల మేరకు మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నాం. రైతుల ఖాతాల్లో 48 గంటల్లోపు నగదు జమ చేస్తున్నాం. సాంకేతిక సమస్యలుంటే గరిష్ఠంగా వారం రోజుల్లో జమవుతున్నాయి.

– వై.సురేష్, ఎచ్చెర్ల మండల వ్యవసాయాధికారి

ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషిచేద్దాం


శ్రీకాకుళం న్యూకాలనీ:శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో టగ్ ఆఫ్ వార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్, తదితరులు


శ్రీకాకుళం న్యూకాలనీ:హయాతీనగరం గురుకుల పాఠశాలలో అతిథులు, హెచ్ఎం జి.స్వరాజ్యలక్ష్మితో విద్యార్థులు


శ్రీకాకుళం న్యూకాలనీ: బలగ మున్సిపల్ హైస్కూల్ సమావేశ వేదికపై హెచ్ఎం, అధికారులు, పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు


గార: శ్రీకూర్మం హైస్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన తిలకిస్తున్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు


జి.సిగడాం: డీఆర్‌వలస హైస్కూల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు


రణస్థలం: లంకపేట హైస్కూల్లో ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన


జి.సిగడాం: దాలెమ్మరాజువలసలో గిరిజన వేషధారణలో బాలికలు



జి.సిగడాం మోడల్ స్కూల్లో నృత్య ప్రదర్శన


జి.సిగడాం: డిఆర్‌వలసలో క్రీడాపోటీలో పాల్గొన్న విద్యార్థుల తల్లులు


ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల నృత్యం


ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ బీసీ కాలనీలో పేరెంట్ టీచర్ మీట్


ఎచ్చెర్ల: బుడుమూరులో ఉపాధ్యాయులకు మొక్కలు అందిస్తున్న తల్లిదండ్రులు

శ్రీకాకుళం న్యూకాలనీ/శ్రీకాకుళం రూరల్/గార/శ్రీకాకుళం పీఎన్ కాలనీ: ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ విద్య బలోపేతమవుతుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శనివారం శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, గార, సింగుపురం తదితర పాఠశాలల్లో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారులు గార పగడాలమ్మ, ఆర్.విజయ కుమారి, విశ్రాంత డీఈఓ బి.మల్లేశ్వరరావు, హెచ్ఎం ఎం.వాగ్దేవి, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. సింగుపురంలో జరిగిన కార్యక్రమానికి ఎంపీడీఓ బొడ్డేపల్లి శైలజ, తహశీల్దార్ గణపతిరావు, పంచాయతీ సెక్రటరీ రమేష్, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ తదితరులు హాజరయ్యారు. గార, శ్రీకూర్మం జెడ్పీ బాలుర పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ గొండు రఘురామ్, మండల ప్రత్యేకాధికారి బి.శాంతిశ్రీ, సర్పంచ్ గోరు అనిత, బరాటం నాగేశ్వరరావు, కోరాడ వెంకటరావు, అంధవరపు బాలకృష్ణమూర్తి, హెచ్ఎం జి.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం/రణస్థలం/ఎచ్చెర్ల క్యాంపస్/ఎచ్చెర్ల: మండలంలోని డి.ఆర్.వలస జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన పీటీఎం సమావేశానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమరాపు శాంతమ్మ ప్రత్యేకాధికారి రాజేంద్రప్రసాద్‌బాబు, ఎంఈఓలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు, హెచ్ఎం కూర్మినాయుడు తదితరులు పాల్గొన్నారు. రణస్థలం మండలం జె.ఆర్.పురంలో జరిగిన కార్యక్రమానికి తహసీల్దార్ ఎన్.ప్రసాద్, ఉపాధ్యాయులు బి.రమణయ్య, డి.రాజశేఖర్, బి.మంజుల, ఎం.గోపి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సూర్య తదితరులు హాజరయ్యారు. ఎచ్చెర్ల మండలంలోని 106 ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక, గురుకుల పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీట్ నిర్వహించారు. బొంతలకోడూరులో వేదికపైకి ఎంపీటీసీ, సర్పంచ్‌లను ఆహ్వానించవద్దని ఉపాధ్యాయులపై కూటమి నాయకులు ఒత్తిడి తెచ్చారు. ఉన్నతాధికాలను సంప్రదించి ఉపాధ్యాయులు ఆహ్వానించడంతో కూటమి నాయకులు ఉపాధ్యాయులను హెచ్చరిస్తూ వెనుదిరిగారు.

క్లుప్తంగా

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

జి.సిగడాం: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని బాతువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనూష అన్నారు. శనివారం బాతువ, దాలెమ్మరాజువలస, జాడ గ్రామాల్లో బాలికలకు, రోగులకు ఆరోగ్య తనిఖీలు చేపట్టారు. కిశోరీ బాలికలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ విషయమై ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు తల్లిదండ్రులను చైతన్యం చేయాలన్నారు.

ఘనంగా ఫ్లాగ్ డే వేడుకలు


ప్రిన్సిపాల్ సురేఖకు స్టిక్కర్లు అందజేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు త్రివిధ దళాల అధునాతన సాంకేతికతతో కూడిన చిత్రాలను అధ్యాపకులు, విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ తెలిపారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రోణంకి హరిత, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ యాళ్ల పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు


బహుమతులు అందజేస్తున్న సత్యసాయి ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీకాకుళంలోని సత్యసాయిబాబా పెద్దమందిరం సేవా సమితి ఆధ్వర్యంలో ముద్దాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సత్యసాయి ప్రతినిధులు, హెచ్ఎం మోహన్‌రావు, సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌గా విక్టర్


టి.విక్టర్

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా టి.విక్టర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ విభాగం హెచ్‌ఓడీగా పనిచేస్తూ పదోన్నతిపై శ్రీకాకుళం బదిలీ అయ్యారు. 1991లో అధ్యాపకునిగా విధుల్లో చేరారు. ప్రస్తుతం ఉమెన్స్ పాలిటెక్నిక్ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా గోవిందనాయుడు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నూతన ప్రిన్సిపాల్‌కు హెచ్‌వోడీలు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాణాలతో కూడిన విద్య అందించడం, మెరుగైన ఉత్తీర్ణత శాతం, శత శాతం ప్లేస్‌మెంట్ లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు చెప్పారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన


చెత్తసేకరణ బుట్టలు అందిస్తున్న కమిషనర్ ప్రసాద్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తడి, పొడి చెత్తలను ఎరువుగా తయారుచేసుకోవాలని కార్పొరేషన్ కమిషనర్ పి.వి.వి.డి ప్రసాద్ అన్నారు. శ్రీకాకుళం నగరంలో విశాఖ–ఏ కాలనీలో స్వచ్ఛ సర్వేక్షణ్ పేరిట అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. అనంతరం చెత్తసేకరణ బుట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ బి.స్వజన, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సెకటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: మహిళలు వారి శక్తి సామర్థ్యాలను గుర్తించినప్పుడే విజేతలగా నిలవగలుగుతారని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ ఎంఆర్ జ్యోతిప్రెడరిక్ అధ్యక్షతన శనివారంపూర్వ విద్యార్థినుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ పి.సురేఖ, సీటీవో గొలివి రాణీమోహన్, శ్రీకాకుళం ఫ్యామిలి లవర్స్ సొసైటీ సభ్యులు విశ్రాంత డీఈఓ కె.చంద్రకళ, డాక్టర్ వి.పద్మ, యు.ప్రతిష్ట, టి.సుధారాణి, బి.చంద్రావతి, డాక్టర్ ఏ.లక్ష్మిప్రకాష్, సీహెచ్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర వైభవం



నగరంలోని చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామివారిని తులసి, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అష్టోత్తర శత నామాలతో అర్చనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

– శ్రీకాకుళం కల్చరల్

అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా..



ఎచ్చెర్ల మండల కేంద్రంలో పంచాయతీ సచివాలయం భవనం అసంపూర్తిగా నిలిచిపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారింది. ఎక్కడ చూసినా ఖాళీ మద్యం బాటిళ్లు, వాటర్ ప్యాకెట్లే కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన నిర్మాణం పూర్తి చేయాలని, కనీసం తలుపులైనా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

– ఎచ్చెర్ల క్యాంపస్

సరస్వతీ నమస్తుభ్యం



ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుకు 2001–02, 2003–04 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. ఇప్పటికే విగ్రహం సిద్ధం కాగా, డయాస్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు పేరెంట్స్ కమిటీ చైర్మన్ రవివర్మ చెప్పారు. త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు.

– ఎచ్చెర్ల క్యాంపస్

వైభవంగా సుబ్రహ్మణ్యషష్ఠి ఉత్సవాలు

శ్రీకాకుళం నగరంలోని పలు దేవాలయాలలో శనివారం సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. గుడివీధిలోని ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయం, నక్కవీధిలోని ఉమాజఠలేశ్వర స్వామి ఆలయం, బలగలోని అయ్యప్ప స్వామి దేవాలయం, బలగలోని బాలాత్రిపుర కాలభైరవ పీఠం, గుజరాతిపేటలోని రాజరాజేశ్వరీ దేవి పీఠం, ఎచ్చెర్లలోని గిరిజా ముక్కంటీశ్వరస్వామి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. స్వామికి క్షీరాభిషేకాలు చేశారు. పలుచోట్ల కల్యాణ వేడుకలు, హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం కల్చరల్


గుడివీధిలో మూలవిరాట్‌కు అభిషేకాలు


బలగలో పాలకావిడితో చిన్నారులు


సుబ్రహ్మణ్య హోమం చేస్తున్న భక్తులు


బలగ బాలత్రిపుర కాలభైరవ పీఠంలో స్వామికి అలంకరణ


నక్కవీధి శివాలయంలో సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు


గుజరాతిపేట శ్రీరాజరాజేశ్వరీపీఠంలో..


ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలో తిరువీధి నిర్వహిస్తున్న భక్తులు

పరిశోధనలకు ప్రాధాన్యమివ్వాలి

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని శ్రీ వేంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజీలో శనివారంయంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీవీ రమణమూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

SSR COLLEGE OF EDUCATION
NEAR RTC COMPLEX, MEHAR NAGAR, SRIKAKULAM
Ph: 9290163952 - 9703779230
LR.No.APEDCET-2024/SPOT ADMNS/ CAT-A/02 & MGMT ADMNS/CAT-B/01, DT:04-12-2024
B.Ed. మేనేజ్‌మెంట్ & స్పాట్ అడ్మిషన్లు 2024-2026
25% మేనేజ్‌మెంట్ సీట్లు: మేథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ సైన్స్, ఇంగ్లీష్ మెథడాలజీలో ప్రవేశం కొరకు డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో మొత్తం 50% మార్కులు OC వారికి, BC, SC, ST వారికి 40% ఉన్న అభ్యర్థులు అర్హులు.
స్పాట్ అడ్మిషన్లు: APSCHE & EDCET 2024 నిబంధనల ప్రకారం EDCET ర్యాంకు ఉండేవారు కానీ లేదా ర్యాంకు లేని విద్యార్థులు కానీ స్పాట్ అడ్మిషన్‌కు అర్హులు. అర్హతగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో 10-12-2024 తేదీలోగా కాలేజికి వచ్చి ప్రవేశం పొందగలరు. EWS విద్యార్థులకు 10 సీట్లు కలవు. ప్రిన్సిపాల్

వైభవంగా రజతోత్సవ సంబరాలు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎం.వి.పద్మావతి


తప్పెటగుళ్ల కళాకారుల ప్రదర్శన


ర్యాలీలో కళాకారుల నృత్యాలు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య నెలవారీ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో 25 ఏళ్ల రజతోత్సవ సంబరాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎన్‌జీఓ హోమ్ నుంచి పొట్టిశ్రీరాములు కూడలి, ఏడు రోడ్ల కూడలి మీదుగా బాపూజీ కళామందిర్ వరకు కళాకారులు ఊరేగింపుగా వెళ్లారు. కొర్లాపు మల్లేష్, గొర్లెపార్వతిల నాదస్వరం, వాలి సుగ్రీవులు, డప్పు వాయిద్యం, కోలాటం, చెంచు భాగవతం, తూర్పు భాగవతం, గిరిజన నృత్యాలు, పగటి వేషగాళ్లు, తప్పెటగుళ్లు, జముకుల పాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం బాపూజీ కళామందిర్‌లె మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎంవి.పద్మావతి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం రజనీ రాజా కళాక్షేత్రం, పార్వతీపురం గురువు నాగకన్యక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బేతా శ్రీనివాస్‌రాజు ఇంద్రజాల ప్రదర్శన అబ్బురపరిచింది.బోనెల అశిరయ్య జముకుల పాట, శివశ్రీ నృత్య కళానికేతన్ నాట్యప్రవీణ రఘుపాత్రుని శ్రీకాంత్ శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డాక్టర్ ఎల్.సూర్యలింగం, లక్ష్మీనరసమ్మ దంపతుల జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యుల సహకారంతో చిలకలూరిపేటకు చెందిన మద్దుకూరి ఆర్ట్స్ క్రియేషన్స్ 'మా ఇంట్లో మహాభారతం' నాటక ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు చిట్టి వెంకటరావు, అంధవరపు సంతోష్, బద్రి కూర్మారావు, చిట్టి నాగభూషణరావు, పాపారావు, పన్నాల నర్సింహమూర్తి, ఎల్.రామలింగ స్వామి, బి.రామచంద్రదేవ్, కలగ గణేష్ యాదవ్, నిక్కు హరిసత్యనారాయణ, వెంకటరావు, వాసుదేవాచారి, అప్పారావు, సత్యవతి, రమణారావు, జ్యోతి, ఎ.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం: 9951602845, 9951602849, 9912220367, 9705444191, 9010299083
ఎచ్చెర్ల: 9951602849
Office mail : sklmadvt@gmail.com